సదస్సులో సమర్పించిన వ్యాసాలను ఐఎస్ఎస్ఎన్ నంబరు (ISSN Number) తో ముద్రించడమవుతుంది. పుస్తకాన్ని ముద్రించిన తరువాత ఒకప్రతిని కాంప్లిమెంటరీ ప్రతిగా ఇవ్వడ మౌతుంది. సదస్సులో పాల్గొని, పత్రసమర్పణ చేయదలచినవారు రిజిస్ట్రేషన్ రుసుముగా రూ. **200**లు (రెండు వందల రూపాయలు) చెల్లించాలి.

దీనికి సంబంధించిన వివరాలను దిగువ తెలిపిన వారి నుండి తెలుసుకోవచ్చు.


**డా. కొండవీటి నాగవాణి,**
తెలుగు అధ్యాపకురాలు (ఐఐఎమ్‌సి),
సదస్సు కన్వీనర్, మొబైల్ నం. 9912275800

**డా.పగడాల చంద్రశేఖర్**
సదస్సు కో-కన్వీనర్,
మొబైల్ నం. 9490803523


1973లో ప్రారంభమైన ఐఐఎమ్‌సి కళాశాల (సైఫాబాదు, ఖైరతాబాదు, టెలీఫోను భవన్ పక్కన, హైదరాబాదు-500004) విద్యావికాసానికి సేవ చేస్తున్నదని గర్వంగా తెలుపుతున్నాం. మా కళాశాల జంట నగరా ల్లోని అత్యుత్తమ కామర్స్ అండ్ మేనేజిమెంటు కళాశాలల్లో 1, 2 స్థానాలను ఆక్రమి స్తోంది. యుజిసినుండి నాక్ బి++ గ్రేడు పొందింది. ఇది కేవలం స్థూలపరిచయం మాత్రమే.

1 నుండి 10వ తరగతి వరకు వచ్చిన పరిశోధన పత్రాల్లో మంచి పరిశోధన పత్రానికి రెండు వేల రూపాయల నగదు బహుమతి, 11నుండి 12వ తరగతి (ఇంటర్మీడియట్) వరకు వచ్చిన పరిశోధన పత్రాల్లో మంచి పరిశోధన పత్రానికి రెండు వేల రూపాయల నగదు బహుమతి డిగ్రీ (యు.జి.) స్థాయిలో వచ్చిన పరిశోధన పత్రాల్లో మంచి పరిశోధన పత్రానికి రెండు వేల రూపాయల నగదు బహుమతి ఇవ్వడమవుతుందని తెలపడానికి సంతోషిస్తున్నాం. ఎంపిక నిర్ణయం సదస్సు నిర్వాహకులదే.

మీ సలహాలు, సూచనలను
iimcnationalseminar2018@gmail.com కు
ఇంగ్లీషులో కానీ, తెలుగులో కానీ యూనికోడ్‌లో
రాయవచ్చు.

సదస్సు విజయవంతం కావడానికి మీ సహాయ సహకారాలు అందిస్తారని ఆశిస్తూ.........

**కె.రఘువీర్**
ప్రిన్సిపల్ (ఐఐఎమ్‌సి), సదస్సు గౌరవ కన్వీనర్

Applied Knowledge Leads to Growth
IIMC
Estd : 1973

**INDIAN INSTITUTE OF MANAGEMENT & COMMERCE**
UG & PG College

Affiliated to Osmania University,
Sponsored by Vasavi Foundation
Re-accredited by **NAAC** with **'B++ Grade**


6-1-91, Adj. Telephone Bhavan,
Khairatabad, Hyderabad - 500004. T.S.

*Phone:* **040-23231542, 23237902**
*Email:* **iimc1973@gmail.com**
*Website:* **www.iimchyderabad.com**


# మొదటి తెలుగు జాతీయ సదస్సు
# తెలంగాణ రాష్ట్రంలో బోధన భాషగా తెలుగు – సాధకబాధకాలు

**తేది : 2018 ఏప్రిల్ 04**
**సమయం ఉదయం 10.00 గంటలకు**

## First Telugu National Conference on Telugu as medium of Instruction in Telangana State - Problems and Solutions

**04th April 2018**



Organised by

**INDIAN INSTITUTE OF MANAGEMENT & COMMERCE**
UG & PG College

## ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంట్ అండ్ కామర్స్ (ఐఐఎమ్‌సి)

నాక్ నుండి బి++ గ్రేడ్ గుర్తింపు పొందిన కళాశాల

6-1-91, సైఫాబాదు, ఖైరతాబాదు, టెలీఫోను భవన్ పక్కన,
హైదరాబాదు - 500 004, తె.రా.

**చీఫ్ పాట్రన్ : శ్రీ వంగపల్లి విశ్వనాథం**
చైర్మన్ - ఐఐఎమ్‌సి

**పాట్రన్ : శ్రీ చల్లా ప్రసన్న**
గౌరవ కార్యదర్శి - ఐఐఎమ్‌సి

## మొదటి తెలుగు జాతీయ సదస్సు

## తెలంగాణ రాష్ట్రంలో బోధన భాషగా తెలుగు - సాధకబాధకాలు

**తేది : 2018 ఏప్రిల్ 04**

**సమయం ఉదయం 10.00 గంటలకు**

తెలుగుభాషకు సుమారు రెండు వేల సంవత్సరాల చరిత్ర ఉంది. నేడు ప్రపంచ వ్యాప్తంగా తెలుగు మాట్లాడేవారున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అధికార భాషగా ఉంది.

'మొక్కై వంగనిదే మానై వంగునా' అనే తెలుగు సూక్తిని, 'child is father of the man' అనే ఆంగ్ల సూక్తిని వింటూనే ఉన్నాం. ప్రతి విద్యార్థి తన మాతృభాషలోనే విద్యనార్జించాలని ఐక్యరాజ్య సమితి నొక్కివక్కాణిస్తోంది. మాతృభాష ద్వారానే సులభంగా విజ్ఞానాన్ని సంపాయించవచ్చని శాస్త్రపరిశోధనలు కూడా తెలుపు తున్నాయి. అంతేకాక ఆయాభాషల్లో విద్యావేత్తలు కూడా సమర్థిస్తున్నారు.

ప్రపంచంలో కొనసాగుతున్న ప్రైవేటీకరణ, ప్రపంచీ కరణ, సరళీకరణల ప్రభావంతో తెలుగువారు కూడా ఇంగ్లీషుపై మక్కువ చూపుతున్నారు. ఇంగ్లీషులో చదువుకుంటేనే ఉద్యోగాలు వస్తాయని నమ్ముతున్నారు. ఈ తరుణంలో ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్రంలో విద్యాభ్యాసం సాగించే ప్రతి విద్యార్థి 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు తెలుగును తప్పనిసరిగా చదవాలని నిర్ణయించడం మిక్కిలి ప్రశంసనీయం.

ప్రతి భాషాసమాజంలో భాషా వైవిధ్యం సర్వ సాధారణం. భాషా వ్యవహారంలో వైయక్తిక భాష, ఇంటి భాష, మాండలిక భాషలు ఉంటాయి. ఆయా జిల్లాలభాషా స్వరూప స్వభావాలను తెలుపుతూ తెలుగు అకాడమీ మాండలికాలను ప్రచురించింది, భాషా వైవిధ్యాన్ని వెల్లడించింది. 10 జిల్లాలతో ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రాన్ని ప్రస్తుతం 31 జిల్లాలుగా విభజించడమైంది. ఇంతవైవిధ్య భరితమైన తెలుగు భాషా సమాజంలో తెలుగు భాషాబోధన అంత సులభం కాదనే విషయం మనందరికీ తెలిసిన విషయమే.

భాషాబోధనలో పద్యాలను కంఠస్థం చేయడం, ప్రతిపదార్థతాత్పర్యాలు నేర్చుకోవడం, నానార్థాలు, వ్యతిరేకార్థాలు, అలంకారాలు, ఛందస్సు, పాఠ్యాంశం లోని నీతి, వ్యక్తులశీలం, వంటివాటిని వల్లెవేయడం మాత్రమే కాదు. వీటితోపాటు ఈ పాఠ్యాంశాలు ప్రతి విద్యార్థి వివిధ సందర్భాల్లో తనలోని భావాలను తెలపడానికి ఆయుధంగా ఉపయోగపడాలి. అంటే భాష కూడా సమాజంలో ఒక వినిమయ వస్తువే అవుతుంది. అప్పుడు "గిరాకీ మరియు సరఫరా (Demand and supply), యోగ్యతమ సార్థక జీవనం (Survival of the fittest)" అనే సూత్రాలు భాషకు కూడా వర్తిస్తాయి. 10వ తరగతి లేదా 12వ తరగతి, లేదా డిగ్రీ ఉత్తీర్ణులైన వారంతా పాఠశాలల్లో ఉపాధ్యాయులు కాలేరు. జీవనోపాధికి వివిధ రకాల వృత్తుల్లో చేరుతారు. అటువంటివారు సజావుగా విధి నిర్వహణ చేయటానికి, వారికి ఎటువంటి భాషాశిక్షణ అవసరం? అందుకు ఏ విధమైన పాఠ్య ప్రణాళికలు అవసరం? ఎటువంటి భాషలో విద్యా బోధన సాగాలి? ప్రస్తుతమున్న పాఠ్యాంశాలు భావాభివ్యక్తికి ఎంత వరకు సరిపోతాయి? ఇప్పుడున్న వాటికి మార్పులు, చేర్పులు అవసరమా? అనే అంశాలను చర్చించడమే ఈ సదస్సు ప్రధాన ఉద్దేశ్యం.

### సదస్సులో చర్చనీయాంశాలు

1. 1 నుండి 10వ తరగతి వరకు తెలుగు వాచకాల భాష – స్వరూపస్వభావాలు.
2. 11 నుండి 12వ తరగతి (ఇంటర్మీడియట్) వరకు తెలుగు వాచకాలభాష – స్వరూపస్వభావాలు.
3. డిగ్రీ (యు.జి.) స్థాయిలో తెలుగు వాచకాలభాష – స్వరూపస్వభావాలు.
4. 1 నుండి 10వ తరగతి వరకు తెలుగు మాధ్యమం లో తెలుగు భాష కాకుండా ఇతర విషయాలు (సబ్జెక్టులు) – పఠనపాఠనాల్లో సాధక బాధకాలు.
5. 11 నుండి 12వ తరగతి (ఇంటర్మీడియట్) వరకు తెలుగు మాధ్యమంలో తెలుగు భాష కాకుండా ఇతర విషయాలు (సబ్జెక్టులు) – పఠనపాఠనాల్లో సాధక బాధకాలు.
6. డిగ్రీ (యు.జి.) స్థాయిలో తెలుగు మాధ్యమంలో తెలుగు భాష కాకుండా ఇతర విషయాలు (సబ్జెక్టులు)–పఠనపాఠనాల్లో సాధక బాధకాలు.

పై అంశాల్లో మీకు అనుభవమున్న అంశంపై పరిశోధన వ్యాస సారాంశాన్ని 2018 మార్చి 31 లోగా పంపాలి. అది ఎ4 సైజులో, పేజిమేకర్ 7లో, అను7లో 1–2 పుటలకు మించకుండా pmd, PDF ఫార్మెట్‌లో iimcnationalseminar2018 @gmail.com కు పంపాలి. సత్వర ఉత్తర ప్రత్యుత్తరాలకు మీ వివరాలు, మొబైల్ నంబరు, మెయిల్ ఐడి తెలుపగలరు.

పూర్తి పత్రాన్ని 2018 మార్చి 31 లోగా సమర్పించాలి. వ్యాసం ఎ4 సైజులో, పేజిమేకర్ 7లో, అను7లో, 7–8 పుటలకు మించకుండా సమర్పించాల్సి ఉంటుంది.